ఎంపీడీవోల బదిలీ

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 11: ఆసిఫాబాద్ జిల్లాలోని పలు మండలాల ఎంపీడీవోలను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. సత్యనారాయణ సింగ్, శ్రీనివాస్, సత్యనారాయణ, మధుసూధన్, మహేందర్, రాజేశ్వర్, శశికళ, ప్రసాద్‌లను మంచిర్యాల జిల్లాకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

మంచిర్యాల నుంచి ఆసిఫాబాద్‌కు .. మంచిర్యాల జిల్లాలో ఎంపీడీవోలుగా విధులు నిర్వహిస్తున్న పలువురిని ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, వీ.వీ వరలక్ష్మి, శకరమ్మ, మల్లేశ్, శ్రీనివాస్, అబ్దుల్లాలను ఆసిఫాబాద్ జిల్లాకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

13న జాతర దుకాణాల వేలం

తిర్యాణి, ఫిబ్రవరి 11 : మండలంలోని కన్నెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అరటిపల్లి అటవీప్రాంతంలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవాల్లో దుకాణాల ఏర్పాటు కోసం ఈ నెల 13న వేలం వేయడం జరుగుతుందని జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షుడు వెడ్మ భగవంతరావ్ తెలిపారు. మండలానికి చెందిన వారికే ఈ అవకాశం ఉందన్నారు. వేలంలో పాల్గొనే ముందు కమిటీ నిర్ణయించిన డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు. ఈ కమిటీ ఉపాధ్యక్షుడు మార్నేని తిరుపతి , ప్రధాన కార్యదర్శి గుండం రారాజు, కోశాధికారి తులసీరాం ఉన్నారు.

సేవలాల్ జయంతిని విజయవంతం చేయాలి

లింగాపూర్, ఫిబ్రవరి11: ఈనెల 15న నిర్వహించనున్న బంజారాల ఆరాధ్యుడు సేవలాల్ మహరాజ్ జయంతిని విజయవంతం చేయాలని బంజార సేవా సంఘం మండల నాయకులు రాథోడ్ కిరణ్ నాయక్, శివలాల్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం జయంతి రోజు సెలవుదినంగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.

బెజ్జూర్ అడవుల్లో ట్రైనీ ఎఫ్ఎస్‌వోల పర్యటన

- అటవీ సంరక్షణ చర్యలపై అవగాహన కల్పించిన దూలపల్లి అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్

బెజ్జూర్, ఫిబ్రవరి 11 : హైదరాబాద్‌లోని దూలపల్లి అకాడమీకి చెందిన ట్రైనీ ఎఫ్ఎస్‌వోలు అటవీ, పర్యావరణ విషయ సంగ్రహణ కోసం ఆదివారం బెజ్జూర్ అటవీ ప్రాంతంలో పర్యటించారు. అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్ రాంమ్మోహన్ 18 మంది ఎఫ్ఎస్‌వోలను ఇక్కడికి తీసుకొచ్చి అడవులపై అవగాహన కల్పించారు. కుశ్నపల్లి సెక్షన్, ఇందిర్‌గాం బీటులో గల రాముడు-భీముడు ప్రత్యేక టేకు చెట్లను వారికి చూపించారు. వన్యప్రాణుల కోసం అటవీ అధికారులు పెంచుతున్న గడ్డి ప్లాంట్‌లను పరిశీలించారు. పులి అడుగుల గుర్తులను ఎలా తీసుకోవాలో నేర్పించారు. పాలరాపు గుట్టపై రాబందులు ఆవాసాలు ఏర్పాటు చేసుకోవడం విశేషమని అకాడమీ డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో శ్రావణ్, ఎఫ్‌బీవో శ్రీధర్, యానిమల్ ట్రాకర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిర్‌గాం బీట్‌లోని రాముడు-భీముడు అనే ప్రత్యేక టేకు చెట్టును పరిశీలిస్తున్న ఎఫ్ఎస్‌వోలు

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న పండితుడు సంతోష్‌శర్మ

అలివేలు మంగ, పద్మావతిల కల్యాణం జరిపించారు. అనంతరం తలంబ్రాలు వేశారు. సాయం త్రం స్వామివారిని పల్లకిలో ఊరేగించారు. భక్తులందరికీ స్వామివారి ప్రసాదం అందించారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో వేదపండితులు ఆనం ఏడుకొండలు, ఆకుల కుప్పుస్వామి, సంతోష్‌శర్మ, ధర్మచార్యులు దామోదర్‌చారి, శ్రీనివాస్‌చారి, పూజారులు గోపనాయక్, కిష్టునాయక్, ధన్‌రాజ్, గ్రామపెద్దలు శంకర్ నాయక్, శేషరావ్, వెంకట్‌రావ్, లాల్‌సింగ్, రూప్‌లాల్, తిరుపతి పాల్గొన్నారు.

కెరమెరి, ఫిబ్రవరి 11 : అనార్‌పల్లిలో ఆదివారం వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. టీటీడీ ఆధ్వర్యంలో వేదమంత్రాల సాక్షిగా వేడుకలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, నూతన వస్త్రాలతో అలంకరించి, హారతి , హోమం నిర్వహించారు. అర్చకులు మంగళసూత్ర ప్రదర్శన చేసి వేంకటేశ్వరస్వామి,

వేడుకల్లో పాల్గొన్న భక్తులు

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు నిధులు కేటాయించక పోవడం అన్యాయం

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 11 : కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం ప్రవేశ పెట్టిన 2024-25 బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు నిధులు కేటాయించక పోవడం అన్యాయమని కుమ్రం భీం అంబేద్కర్ యువజన సంఘం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు కోట సతీశ్, నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపతి మండిపడ్డారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మట్లాడుతూ ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ సామాజికంగా అత్యంత వెనుకబడిన ఎస్సీ, ఎస్టీలపై నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేసి తక్షణమే నిధులు కేటాయించాలని డిమాండ్‌చేశారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్డీఎఫ్)కి చట్టబద్ధత కల్పించాలని కోరుతున్నామన్నారు.

బ్రిడ్జి, బీటీ రోడ్ల నిర్మాణ పనులపై సర్వే

వాంకిడి, ఫిబ్రవరి 11 : మండలంలోని పలు గ్రామాలకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నూతన బ్రిడ్జి, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసిందని వాంకిడి జడ్పీటీసీ అజయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం బంబరా, గోండుకొసర, పిప్పర్‌గోంది, చౌపన్‌గూడ, ఖిరిడి, ఎనోలి, సమెల, మహాగవ్, నవేగావ్, ఖమన, రాజీవ్‌నగర్‌తో పాటు పలు గ్రామాలకు ఐటీడీఏ, పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల ద్వారా టెండర్ ప్రక్రియలో భాగంగా అధికారులు సంబంధించిన బీటీరోడ్లు, బ్రిడ్జిల సర్వే పనులను జడ్పీటీసీతో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ బీటి రోడ్లు, బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు, నాయకులు, సర్వేయర్స్ సురేశ్‌నాయుడు, వివేకానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి, బీటీ రోడ్ల నిర్మాణ పనుల సర్వేను పరిశీలిస్తున్న జడ్పీటీసీ అజయ్‌కుమార్

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

గురుకుల పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 11 : సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర, బాలికల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి ప్రవేశ కోసం నిర్వహించిన పరీక్ష ఆదివారం మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండలకేంద్రంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 912 మంది విద్యార్థులకు 854 మంది విద్యార్థులు హాజరు కాగా, 58 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు గురుకులాల జిల్లా కో ఆర్డినేటర్ పోలొజు బాలరాజు పేర్కొన్నారు.

రెబ్బెన మండలంలో.. రెబ్బెన ఫిబ్రవరి 11: రెబ్బెన మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్ష ప్రశాంతంగా ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. 240 మంది విద్యార్థులకుగాను 232 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆమె తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరిగినట్లు పేర్కొన్నారు.

సింగరేణి

పదో తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలి

- బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్

రెబ్బెన, ఫిబ్రవరి 11 : గోలేటి సింగరేణి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి టౌన్‌షిప్‌లో గల సింగరేణి ఉన్నత పాఠశాల వార్షికోత్సవం శనివారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం హాజరై మాట్లాడుతూ సింగరేణి పాఠశాలల్లో మెరుగైన విద్యను బోధిస్తారని తెలిపారు. గోలేటి పాఠశాలలో విద్యను అభ్యసించిన చాలామంది విద్యార్థులు ఉన్నతమైన స్థానాలలో స్థిరపడడం జరిగిందన్నారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. పలువురు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఏరియా జీఎం రవి ప్రసాద్, అధికారులు

రెబ్బెన, ఫిబ్రవరి 11 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో ఆదివారం సింగరేణి ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ బెల్లంపల్లి ఏరియా క్యాలెండర్‌ను జీఎం రవిప్రసాద్ ఆవిష్కరించినట్లు అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మంగీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా బెస్ట్ సింగరేణి ఆఫీసర్ అవార్డు అందుకున్న తిరుమలరావు ఖైరిగూడ ఏరియాకు పీఈగా వచ్చిన వీరన్నను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు ఉమాకాంత్, సత్యనారాయణ, డీజీఎంలు ఉజ్వల్ కుమార్ బెహారా, రామారావు, అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ, జనరల్ సెక్రటరీ రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు, నాయకులు వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, కల్పన పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

రెబ్బెన ఫిబ్రవరి 11: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అటవీ శాఖ నర్సరీలో ఆదివారం సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ నర్సరీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టీ.దివాకర్, ప్రధాన కార్యదర్శి సంఘమిత్ర, నాయకులు సతీశ్, ప్రియాంక, బాపు తదితరులు ఉన్నారు.

లింగాపూర్‌లో.. లింగాపూర్, ఫిబ్రవరి11: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక,కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగం మొగిళి గౌడ్, ఆదివారం ఒక ప్రకటనలో కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్లు పూర్తికావస్తున్న కార్మికులకు, కర్షకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఈ సమ్మె ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలన్నారు.

13న దుకాణాల ఏర్పాటుకు వేలం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 11 : శ్రీరాంపూర్ ఏరియా సీసీసీలోని ముక్కుడి పోచమ్మ ఆలయం వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మక్క-సారలమ్మ జాతరలో దుకాణాల ఏర్పాటుకు ఈ నెల 13న ఆలయం వద్ద వేలంపాట నిర్వహించనున్నట్లు డీవైజీఎం అరవిందరావు పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు.

సింగరేణి పాఠశాలలో ఉత్తమ విద్యా బోధన

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 11 : శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి స్కూల్లో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఈ రోజు ఉన్నత స్థాయిలో ఉన్నారని జీఎం సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్ కాలనీలోని సింగరేణి హైస్కూల్ 46వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జీఎం సంజీవరెడ్డి, సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు రాధాకుమారి, డీవైజీఎం అరవిందరావు పాల్గొని మాట్లాడారు. ముందుగా స్కూల్లో ఏర్పాటు చేసిన మినీ సైన్స్ ల్యాబ్‌ను జీఎం ప్రారంభించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి రాణించి సంస్థకు పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల వార్షిక క్రీడా పోటీల విజేతలకు జీఎం దంపతులు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం రఘుకుమార్, లక్ష్మి, కరస్పాండెంట్ ఏ రాజేశ్వర్‌రావు, హెచ్ఎం రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయం

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్

దహెగాం,ఫిబ్రవరి11: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కలిపించడం కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పలు సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ .90 లక్షలతో మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో అంతర్గత రోడ్లు, తాగునీరు ఇతరత్ర సౌకర్యాలను కల్పించేందకు తగిన చర్యలు తీసుకుంటమని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చెమ్మకారి తోగయ్య,నాయకులు ఎల్క మోహన్, గండె వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న రావి శ్రీనివాస్, నాయకులు

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 11: మండల కేంద్రంలో ఆదివారం సీసీ రోడ్ల పనులను సిర్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాడి సుశీల, మండల అధ్యక్షుడు కనకయ్య, నాయకులు జునుగరి శేఖర్, తిరుపతి, కొండు శంకర్, బొర్కుట్ వెంకన్న, లోడెల్లి ప్రవీణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూటీ దగ్ధం

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 11: బెల్లంపల్లి రాష్ట్రీయ రహదారిపై ఆదివారం ప్రమాదవశాత్తూ స్కూటీ కిందపడి మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషనలో మహిళా కానిస్టేబుల్ తిరుమలకు చెందిన స్కూటీని ఆమె బంధువులు పని నిమిత్తం బయటకు తీసుకుని వెళ్లారు. బెల్లంపల్లి బైపాస్ రోడ్డులో గల విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ప్రమాదవశాత్తు కిందపడి పెట్రోల్ ట్యాంక్‌లో నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. స్కూటీ మీద ఉన్న ఇద్దరు వ్యక్తులు తప్పించుకున్నారు. మంటల్లో స్కూటీ పూర్తిగా దగ్ధమైంది.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

చెత్తను సేకరిస్తున్న కార్మికులు

వాంకిడి, ఫిబ్రవరి11 : మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు జరుగుతున్నాయి. సఫాయి కార్మికులు ట్రాక్టర్‌లో వెళ్లి ప్రతి వార్డులల్లోని ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. పారిశుధ్య పనుల పట్ల పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. పంచాయతీలోని పలు కాలనీలల్లో ఉదయాన్నే కార్యదర్శి స్వయంగా తిరుగుతూ పారిశుధ్య పనులను పరిశీలిస్తూ చెత్త సేకరణకు చర్యలు తీసుకుంటున్నారు.

మార్కండేయ జయంతికి ఏర్పాట్లు పూర్తి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 : మార్కడేయ మహర్షి జయంతికి ఆలయాలు ముస్తాబు అయ్యాయి. జిల్లా కేంద్రంలోని పెద్ద వాగు ఒడ్డున వెలిసిన దివ్యక్షేత్రంలో వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధుల్లో స్వామి ఫొటోతో శోభాయాత్ర నిర్వహించనున్నారు. అనంతరం ఆలయం వద్ద అన్నదానం చేస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు. దీంతో పాటు జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని జనకపుర్, బజార్వాడి ఆలయాల్లో జయంతి ఉత్సవాలు నిరహించనున్నారు.

గ్రూప్-4 ఫస్ట్ ర్యాంకర్ శ్రీరామ్ శివకృష్ణకు సన్మానం

శ్రీరామ్ శివకృష్ణ, తల్లిదండ్రులను సన్మానిస్తున్న పాఠశాల కమిటీ సభ్యులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 11: జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి ఇటీవల విడుదలైన గ్రూపు- 4 పరీక్ష ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 1వ ర్యాంకు సాధించిన శ్రీరామ్‌శివకృష్ణ, అతని తల్లి దండ్రలను ఆదివారం పాఠశాల ఆవరణలో కమిటీ సభ్యులుశాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్, కోశాధికారి కృష్ణమూర్తి, సభ్యులు కృష్ణమాచార్యులు, కోట వెంకన్న, సంతోష్, హరిప్రియా, వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానచార్యులు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

కౌటాల, ఫిబ్రవరి 11 : మండలంలోని బోదంపల్లి గ్రామానికి చెందిన కొండ స్వామి(22) మద్యం మత్తులో పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్ఐ మధుకర్ తెలిపారు. స్వామి కొన్ని రోజులుగా మద్యానికి బానిసయ్యాడు. నిత్యం మద్యం తాగి ఇంటికి వచ్చి గొడవ చేసేవాడు. శనివారం తల్లి కొండ పవిత్ర చిన్న కూతురుతో కలిసి ఆసిఫాబాద్‌లో హాస్టల్‌లో ఉంటున్న చిన్న కొడుకు దగ్గరికి వెళ్లింది. తండ్రి విజయ్ కూలీ పనికి వెళ్లాడు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూలేని సమమంలో మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. బయటకు వచ్చి వాంతులు చేసుకుంటుండగా గ్రామస్తులు కాగజ్‌నగర్‌కు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలలోని ఓ దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుదూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. తల్లి పవిత్ర ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

జైపూర్, ఫిబ్రవరి 11: జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిదిలోని వెలిశాల మల్లన్న గుడి సమీపంలో ఆదివారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో హోంగార్డు దంపతులకు గాయాలయ్యాయి. వేమనపల్లి మండలం జాజులపల్లికి చెందిన దుర్గం దర్మయ్య నీల్వాయి పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా పని చేస్తున్నాడు. తన భార్యతో కలిసి ద్విచక్రవాహనంపై మంచిర్యాల వెళ్తుండగా వెనుక వైపు నుంచి మరో ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ధర్మయ్య తలకు గాయాలు కాగా భార్యకు స్వల్పగాయాలయ్యాయి. ధర్మయ్యను కరీంనగర్‌కు తరలించారు.

భూమహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు

అన్నదానంలో పాల్గొన్న భక్తులు

రెబ్బెన, ఫిబ్రవరి 11: ఇందిరానగర్ గ్రామంలో కొలువుదీరిన కనకదుర్గాదేవి స్వయంభూ మహంకాళి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ఒడిబియ్యం నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్ స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నదానం ఏర్పాటు చేశారు.

గంజాయి స్మగ్లర్లపై చర్యలు తీసుకోవాలి : డీవైఎఫ్ఐ

మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ నాయకులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, ఫిబ్రవరి 11: గంజాయి స్మగ్లర్లపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గేడం టీకానంద్, గొడిసెల కార్తీక్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలోని యువతను టార్గెట్ చేస్తూ గంజాయి అలవాటు చేస్తూ యథేచ్ఛగా రవాణా జరుగుతుందనీ ఆరోపించారు. కొంత మంది స్మగ్లర్లు ఇతర రాష్ట్రాల నుంచి గంజాయిని తీసుకువచ్చి జిల్లాలో రాత్రి వేళలో అమ్ముతున్నారన్నారు. వీటిపై పోలీసులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు పురుషోత్తం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, PURSHOTEM JAHWAR, S/O, RADHA KISHAN JAHWAR AND SEETA DEVI JAHWAR (Old name) R/o. H.No TRT - 222/56, SIRSILK COLONY Sirpur kagaznagar komrumbheem Asifabad District, I have changed my name as PURUSHOTTAM JHAWAR S/O RADHA KISHAN JHAWAR and SITA JHAWAR (New Name) NTK-00000

★I,SREENIVASULU DASARI,S/O DASARI VENKATA SUBBAIAH, (Old name) R/o H.No. A-1,KK-2 Bungalows, Mandamarri, Mandal: Mandamarri, Dist: Mancherial. I have Changed my name as DASARI SRINIVASULU S/O DASARI VENKATA SUBBAIAH, (New Name) NTK-317348

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677